# చెక్‌పోస్ట్‌ల వద్ద క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

• ఎస్పీ రాహుల్ హెగ్డే



తిరుమలగిరి పాత గ్రామం చెక్‌పోస్ట్‌ను పరిశీలించిన ఎస్పీ రాహుల్ హెగ్డే

తిరుమలగిరి, అక్టోబర్ 17 : అంతర్ జిల్లాల సరిహద్దుల వద్ద గల చెక్‌పోస్ట్‌ల వద్ద క్షుణంగా తనిఖీలు చేయాలని ఎస్పీ రాహుల్ హెగ్డే సిబ్బందికి సూచించారు. మంగళవారం తిరుమలగిరి పాత గ్రామం వద్ద ఉన్న చెక్‌పోస్ట్‌ను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. సాధారణ ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా తనిఖీలు నిర్వహించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటికల్ టీమ్ సిబ్బంది, ఇతర అధికారులతో సమన్వయంగా పనిచేయాలని చెప్పారు. తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న వాటి వివరాలను రికార్డ్ చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ నాగభూషణం, తుంగతుర్తి నియోజక వర్గం మోడల్ అధికారి డీఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్, ఎలక్షన్ సెల్ ఇన్‌స్పెక్టర్ మహేశ్, స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు శివశంకర్, మారారి, ఎస్‌ఐలు ప్రవీణ్, సైదులు, ప్రసాద్, అంజిరెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

# గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు



మోత్కూరు పీహెచ్‌సీలో గర్భిణులకు న్యూట్రిషన్ కిట్‌ను అందిస్తున్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎ పరిపూర్ణచారి.

మోత్కూరు అక్టోబర్ 17: మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌ఓ డాక్టర్ పరిపూర్ణచారి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. విధుల పట్ల అలసత్వం ప్రదర్శించే వారిపై తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుమన్ కళ్యాణ్, సిబ్బంది పాల్గొన్నారు.

# 'ఆరోగ్య మహిళ'కు విశేష స్పందన



నూతనకల్ : పరీక్షలు నిర్వహిస్తున్న మండల వైద్యాధికారి ఆశ్రితరెడ్డి

నూతనకల్, అక్టోబర్ 17 : రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం తీసుకువచ్చిన ఆరోగ్య మహిళ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తున్నది. ప్రతి మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల నుంచి మహిళలు అత్యధిక సంఖ్యలో తరలి వచ్చి పరీక్షలు చేయించుకుంటున్నారు. మంగళవారం 32 మంది మహిళల నుంచి రక్త నమూనాలను సేకరించి పరీక్షలు చేయగా అనుమానం ఉన్న 12 మందికి చెందిన రక్త శ్యాంపిల్స్‌ను జిల్లా కేంద్రంలోని టీ హబ్‌కు పంపించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తారమ్మ, వెంకట్‌రెడ్డి, ఆనంద్, సీతారామ్‌రెడ్డి పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సమీక్ష

అర్వపల్లి, అక్టోబర్ 17 : ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై మంగళవారం ఐకేపీ కార్యాలయంలో తాసీల్దార్ శ్రీనివాసులు సమావేశం నిర్వహించారు. ఈ సీజన్‌లో మండలంలో 20 కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. రైతులు ఆరబెట్టి, శుభ్రం చేసిన ధాన్యాన్ని తీసుకు రావాలన్నారు. రెండు మూడు రోజుల్లోనే కేంద్రాలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

కార్యక్రమంలో ఏఓ శశిధర్‌రెడ్డి, ఏపీఎం మల్లేశ్, అధ్యక్షురాలు జయమ్మ, సీసీలు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి : ఏపీఎం కరుణాకర్

నూతనకల్, అక్టోబర్ 17 : బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా తీసుకున్న రుణాలతో మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలని సెర్ప్ ఏపీఎం కరుణాకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో మహిళా సంఘాలకు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహిళా సంఘాలు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. ప్రతి నెల మొదటి వారంలో ఆయా గ్రామాల మహిళా సంఘాలు క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో సిబ్బంది నాగార్జునరెడ్డి, ముత్తయ్య, మల్లేశ్, పాల్గొన్నారు.

# భారీ మెజార్టీతో బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలి

• ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



తిరుమలగిరిలో బీఆర్ఎస్ బూత్ కమిటీ ఇన్‌చార్జీల సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

తిరుమలగిరి, అక్టోబర్ 17 : బూత్ స్థాయిలో అందరూ సమన్వయంతో పనిచేసి భారీ మెజార్టీతో మూడోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి పట్టణంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన తిరుమలగిరి, నాగారం, జాజిరెడ్డిగూడెం మండలాల బూత్ స్థాయి ఇన్‌చార్జీల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ శాఖలు, అనుబంధ సంఘాలు, వంద మంది ఓటర్లకు ఒక బూత్ ఇన్‌చార్జీగా ఉండి పార్టీ గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. నియోజక వర్గంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధిని ప్రజలు వివరించాలన్నారు. గతంలో నియోజక వర్గం అన్ని రంగాల్లో వెకబడిందని నేడు అభివృద్ధితో నియోజక వర్గం రూపురేఖలు మారాయన్నారు. తుంగతుర్తి నియోజక వర్గంలో బీఆర్ఎస్‌ను తిరుగులేని శక్తిగా మార్చాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగేంధర్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, జిల్లా, మండలాల ప్రజా ప్రతినిధులు, బూత్ ఇన్‌చార్జీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరికలు..

అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమని నమ్మి వివిధ పార్టీలకు చెందిన నాయకులు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ అన్నారు. తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పోలోజు మహేంద్రాచారితో పాటు పలువురు నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల వీరయ్య, ఎంపీటీసీ పొన్నం వెంకన్న, కోఆప్షన్ సభ్యులు మౌలాన, సురేశ్, నాగరాజు, కరుణాకర్ పాల్గొన్నారు.

### తుంగతుర్తిలో గులాబీ జెండా ఎగురవేయాలి..

తుంగతుర్తి : తుంగతుర్తి నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ గెలుపుతో గులాబీ జెండా ఎగురవేయాలని ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో బూత్ స్థాయి సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి చెప్పాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉన్నదన్నారు. నియోజక వర్గంలో రూ.3,500 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో దళిత బంధు పథకం ద్వారా నాడు కూలీలుగా పని చేసిన వారు నేడు ఓనర్లుగా మారారన్నారు. ఈ 29న తిరుమలగిరిలో జరిగే సీఎం కేసీఆర్ సభకు ప్రతి మండలం నుంచి సుమారు 5 వేల పై చిలుకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యేలా బాధ్యతగా పని చేయాలన్నారు. నవంబర్ 9న మండల కేంద్రంలో నామినేషన్ దాఖలు చేయనున్నట్లు చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయ మాటలు ప్రజలు నమ్మవద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగేంధర్ రావు, రైతు బంధు సమితి జిల్లా కో ఆర్డినేటర్ రజాక్, బీఆర్ఎస్వీ జిల్లా కో-ఆర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్, వైస్ ఎంపీపీ శ్రీశైలంయాదవ్, జడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, ఎంపీటీసీ చెరుకు సుజనాపరమేశ్, గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేశ్‌గౌడ్, మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, దొంగరి శ్రీను, గోపగాని శ్రీను, మల్లెపాక వెంక్న, తడకమళ్ల రవి కుమార్, తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్ మండలాల బూత్ స్థాయి ఇన్‌చార్జీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వర్ధమానుకోట వాసికి హెచ్‌సీయూ గోల్డ్ మెడల్



శ్రీకాంత్

నాగారం, అక్టోబర్ 17 : మండలంలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన వల్పాపురి శ్రీకాంత్ మాస్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జరిగిన 23వ కాన్వకేషన్‌లో యూజీసీ చైర్మన్ జగదీశ్‌కుమార్ చేతుల మీదుగా శ్రీకాంత్ గోల్డ్ మెడల్ అందుకున్నారు.

## దాచారం వాసికి ఓయూ డాక్టరేట్



వీరమల్లు

మోత్కూరు, అక్టోబర్ 17: మండలంలోని దాచారం గ్రామానికి చెందిన భీమనబోయిన వీరమల్లు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. ఉస్మానియా యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ అంజయ్య పర్యవేక్షణలో (1724-1948) 'నిజాం రాజ్యంలో కరువు- పర్యావరణ పరిస్థితులు' అనే అంశంపై చేసిన పరిశోధనకు పీహెచ్‌డీ లభించింది. పరిశోధన విభాగంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగిన అంతర్జాతీయ, జాతీయ సదస్సుల్లో తన పరిశోధనను సమర్పించినట్లు తెలిపారు. డాక్టరేట్ పొందడం పట్ల గ్రామస్తులు అభినందించారు.

## ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ గెలుపునకు సైనికుల్లా పనిచేయాలి

• బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి



అడ్డగూడూరులో ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి

అడ్డగూడూరు, అక్టోబర్ 17 : తుంగతుర్తి ఎమ్మెల్యేగా గాదరి కిశోర్‌కుమార్ మూడోసారి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. అడ్డగూడూరు, గోవిందాపురం, లక్ష్మీదేవికాల్వ, ధర్మారం, మానాయికుంట గ్రామాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యంగౌడ్, బీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు నాగులపల్లి దేవగిరి, సర్పంచ్ బాలెంల త్రివేణి, మాజీ ఎంపీటీసీ పూలపల్లి జనార్దన్‌రెడ్డి, సర్పంచ్ బాలెంల త్రివేణి, ఉప సర్పంచ్ వడకాల రణదీర్‌రెడ్డి పాల్గొన్నారు.

### ఐక్యంగా పని చేయాలి..



మోత్కూరు : సదర్శాపురంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్

మోత్కూరు : ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పని చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్ అన్నారు. మండలంలోని సదర్శాపురం, పాటిమట్ల, దాచారం గ్రామాల్లో పార్టీ గ్రామ శాఖల కార్యకర్తల సమావేశాలు నిర్వహించి మాట్లాడారు. ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సహకారంతో జరిగిన సంక్షేమాభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. రైతు బంధు మండలాధ్యక్షుడు కొండ సోంమల్లు, నార్మాక్స్ డైరెక్టర్ రచ్చ లక్ష్మినర్సింహారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గోరుపల్లి సంతోశ్‌రెడ్డి, గ్రామ శాఖల అధ్యక్షులు దొండ నర్సయ్య, కడమంచి వస్తాద్, సర్పంచులు వర్రె కవితా శ్రీనివాస్, మల్లేశ్, అండెం రజితారాజిరెడ్డి, నాగయ్య, విష్ణు పాల్గొన్నారు.